

తెలుగు దిన పత్రిక
ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
నిజామాబాద్
మంగళవారం 09 ఏప్రిల్ 2024 పేజీలు 8

పాఠకులకు, శ్రేయోభిలాషులకు
మీకు, మీ కుటుంబ సభ్యులకు
క్రోధి నామ సంవత్సర
ఉగాది శుభాకాంక్షలు






ఎడ్ల సంజీవ్,
బ్యూరో ఇంచార్జీ,
"ప్రజాజ్యోతి"
యూనిట్ బృందం
నిజామాబాద్.

# క్రోధి నామం... ఎవరికి ఏగనామం...











## నిజామా "బాద్‌షా"... జహిరా"బాద్‌షా"కు క్రోధి ఫీవర్

### పంచాగం చెప్పించుకునేందుకు ఏర్పాట్లు

### కొత్త సంవత్సరంలో కోటీ ఆశలతో పోటీకి సై

### క్రోధి వరం ఏవరికి.?... శాపం ఏవరికి.?...



(నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో, ప్రజాజ్యోతి, ఎడ్ల సంజీవ్)

కోపంతో మొదలవుతున్న క్రోధి నామ సంవత్సరం రాజకీయాలకు, వ్యాపారాలకు ఏలాంటి మలుపు తీసుకువస్తుందనే అంశంపై ఎక్కువ చర్చ జరుగుతుంది. ముఖ్యంగా పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు తమ గెలుపు ధీమాకు క్రోధి నామ సంవత్సరంలో ఏలా ఉండబోతుందనే ఉత్కంఠతో ఉన్నారు. ప్రత్యేకత సంతరించుకున్న క్రోధి నామ సంవత్సరం ప్రారంభం రోజున తమ జాతకాలను చూపించుకోని పని చేసేందుకు సిద్ధం అవుతున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బరిలో ఉన్న వారిలో ఎవరు నిజామాబాద్‌కు బాద్‌షా అవుతారో, జహిరాబాద్‌కు బాద్‌షా ఎవరు అవుతారోననే చర్చ రాజకీయాల్లో ఊపందుకుంది. కొత్త సంవత్సరంలో తమ జాతకాలు, పంచాగం చూపించుకున్న తర్వాత ఎన్నికల ప్రచారంలో దూసుకుపోయేందుకు సిద్ధం అవుతున్నారు. ఇప్పటీ వరకు అయా పార్టీలు అభ్యర్థులను ఎంపిక చేసి టికెట్లు ఖరారు చేయడంతో క్షేత్ర స్థాయిలో నామ మాత్రంగా పర్యటనలు చేయడం, అయా పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశాలు ఏర్పాటు చేయడం, కుల సంఘాల నేతలతో సమాలోచనలు చేయడం చేస్తున్నారు. ఇక ఉగాది పండగ తర్వాత కొత్త సంవత్సరంలో ఎన్నికల ప్రచారంలో దూసుకుపోయేందుకు అన్ని హంగులను సిద్ధం చేస్తున్నారు. సామదాన బేదా దండోపాయాలతో పాటు ఆర్థిక, సామాజిక, మత సమీకరణలతో పావులు కదిపేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. ఏది ఏమైనా అదృష్టం అనేది ఉండాలనేది ప్రతి ఒక్కరు చెప్పుకునే మాట. అయితే తెలుగు కొత్త సంవత్సరం ప్రారంభం కావడం, పంచాగ శ్రవణంలో తమ భవిష్యత్తు గురించి తెలుసుకునేందుకు అభ్యర్థులే ఉత్కంఠతో ఉన్నారు. అలాగే ఉగాది సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, పంచాగం చెప్పించుకునేందుకు కావాల్సిన ఏర్పాట్లు చేస్తున్నారు. మరోవైపు తమకు సెంటిమెంట్‌గా ఉన్న సంప్రదాయాలను సిద్ధం చేసుకుంటున్నారు. అందుకు సెంటిమెంట్‌గా ఉన్న దేవాలయంలో పూజలు, కుటుంబ సభ్యులను ఎంచుకుని అందుకు తగినట్లుగా ఏర్పాట్లు చేసుకోవడం విశేషం. ఇదిలా ఉంటే ఈ యేడు క్రోధి నామ నంవత్సరం నామకరణం కావడంతో కోపమే నేతలకు శాపంగా మారుతుందనే ప్రచారం కూడా ఊపందుకుంది. తన కోపమే తన శత్రువు అన్నట్లు క్రోధి నామ సంవత్సరంలో ఎవరికి ఎవరికి శాపంగా మారుతోంది. ఎవరికి వరంగా మారుతుందో వేచి చూడాలి మరి.

మంగళ 2లో..

# క్రోధి నామమా... కోపమేలా...

## నేటి నుంచి చైత్రమాసం మొదలు

### జోరుగా సంబరాలు

### ఉగాది ప్రత్యేకతలు ఏమిటీ.?

(నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో, ప్రజాజ్యోతి, ఎడ్ల సంజీవ్)



తెలుగు కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ చైత్రమాసం మొదటి రోజున ఉగాది పండగ సంబరాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ యేడును క్రోధి నామ సంవత్సరంగా పిలుస్తున్నారు. క్రోధి అంటే కోపం ఎక్కువని. ఈ క్రోధినామ సంవత్సరం ఏప్రిల్ 9, 2024 మంగళవారం రోజున మొదలు అవుతుంది. హిందు (తెలుగు) చాంద్రయాన క్యాలెండర్ చైత్రమాసం మొదటి రోజు అంటే గ్రెగోరియాన్ క్యాలండర్ ప్రకారం మార్చి చివరి వారం, ఏప్రిల్ మొదటి, రెండో వారాలలో వచ్చే పండగ ఉగాది. ఉగాదిని యుగాది అంటారు. యుగ అంటే వయసు లేదా కాలగణాని, ఆది అంటే ప్రారంభం, శుభసమయం అంటారు. ఇలా తెలుగులో ప్రతి సంవత్సరానికి ఒక పేరు ఉంటుంది. 2024కు క్రోధి నామ సంవత్సరంగా నామకరణం ఉంది. ఈ రోజు నుంచి కాలగణాన్ని గ్రహా, నక్షత్ర, రుతువు, వర్ష, వర్షధికారాలను లెక్కించి పంచాగం చెప్పడం అనవాయితీ. ముఖ్యంగా దక్షిణ భారతంలోని మహారాష్ట్రలో గుడిపడ్వా అని, బెంగాల్‌లో

మంగళ 2లో..

# నీటి సరఫరాను నిరంతరం పర్యవేక్షించాలి

### జిల్లా ప్రత్యేక అధికారి శరత్

### నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు : కలెక్టర్



నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 08: ప్రస్తుత వేసవిలో ఎండల తీవ్రత అంతకంతకు పెరుగుతున్న నేపథ్యంలో తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా నిరంతరం పర్యవేక్షించాలని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి, జిల్లా ప్రత్యేక అధికారి శరత్ సూచించారు. సోమవారం ఆయన సెల్ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలో నీటి సరఫరా పర్యవేక్షణ తీరుపై కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి ఇతర సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఒక్కో నివాస ప్రాంతం

మంగళ 2లో..

# క్రోధి నామమా... కోపమేలా...

(మొదటిపేజీ తరువాయి..)

పోయిలా బైఖాన్, సిక్కులు వైశాఖ్, మలయాళీలు విషు అని రకరకాల పేరుతో పిలిచిన కొత్త సంవత్సరం వేడుకలను జరుపుకొని పంచాగం చెప్పించుకుంటారు.

బ్రహ్మదేవుడు ఈ జగత్తును చైత్రమాస శుక్లాపక్షం, ప్రథమదినాన సూర్యోదయం వేళ సృష్టించడని చెపుతారు. అలాగే దీనిపై రకరకాల కథలు, కథనాలు ఉన్నాయి. పూర్వం అంటే కృతయుగంలో కార్తీక శుద్ధ అష్టమీ రోజు, త్రేతాయుగంలో వైశాఖ శుద్ధ తదియ రోజున, ద్వాపరయుగంలో మాఘాశుద్ధ అమావాస్య రోజున జరుపుకునే వారు.

## ఇందుకు ఇంత ప్రత్యేకత

ఉగాది పండగకు ప్రత్యేక స్థానం ఉంది. తెలుగు కొత్త సంవత్సరంలో ఏ కొత్త పని చేయాలకుంటే ముఖ్యంగా ఈ రోజునే ప్రారంభిస్తారు. కొత్త వస్తువులు, పరికరాలు, వాహనాలను కోనుగోలు చేస్తారు. అందుకు గాను జీవితంలో షడ్రుచులు కలిగి ఉండాలిని కోరుకుంటారు. అందుకోసం కొత్త పంటలతో షడ్రుచులు కలిసిన ఉగాది పచ్చడి చేసి, వంటకాలతో నైవేద్యాలు పెట్టడం అనవాయితీగా వస్తుంది. అలాగే అంతకు ముందే ఇళ్లు, వాకీళ్లు, సంప్రదాయక దేవాలయాలను అలంకరించి ప్రత్యేక పూజలు చేస్తారు. కొత్త బట్టలు వేసుకొని తెలుగు కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతారు. ఇంగ్లీష్ క్యాలెండర్ ప్రకారం జనవరి మాసం 1వ తేదీ కంటే భిన్నంగా సంప్రదాయంగా ఉగాది పండగను నిర్వహిస్తారు. ప్రతి ఒక్కరు ప్రత్యేకంగా పంచాగం చెప్పించుకొని తమ రాశిఫలాలను తెలుసుకుంటారు. అందుకు అనుగుణంగా ఏ ఏ మాసంలో ఏం పనులు చేయాలని, అ సంవత్సరానికి సంబంధించిన ప్రణాళికలు వేసుకోవడం జరుగుతుంది.

## క్రోధి ఏలా ఉంటుందో..?

2024 తెలుగు సంవత్సరం క్రోధి నామ సంవత్సరంగా వచ్చింది. క్రోధి అనగా కోపం. ఈ కాలంలో కోపం అనేది ఎప్పుడు ఏలా ఎవరిపై ఏందుకు వస్తుందనేది అంతుచిక్కని ప్రశ్నగానే ఉంటుంది. వయసు, పని, సందర్భం, విషయం, వ్యవహారం ఏదైనా మనిషికి కోసం రావడం సర్వసాదారణం. అయితే ఈ యేడు కోపం పేరుతో రావడంతో యేడాదంత ఏలా ఉంటుందనే ఆంశంపై ఎక్కువగా చర్చ చేస్తున్నారు. దీనికి తోడు హిందు సంప్రదాయం ఏదైనా తెలుగు క్యాలెండర్ సంవత్సరంగా తమ పంచాంగం ప్రకారం ఏలా ఉండాలనేది కీలకంగా మారింది. పరిస్థితులు ఏవైనా కోపాన్ని అదుపు చేసుకోని శాంతగా వ్యవహారిస్తేనే ఏలాంటి సందర్భం అయిన ఏంతటి సమస్య అయిన పరిష్కారం అవుతుందనే పండితులు చెబుతున్నారు. కోత్త సంవత్సరంలో క్రోంగోత్తగా పని చేయాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు.

# క్రోధి నామం... ఎవరికి ఏగనామం...

(మొదటిపేజీ తరువాయి..)

## నిజామా"బాద్‌షా" కోపమేలా...

నిజామాబాద్ పార్లమెంట్‌కు పోటీ చేస్తున్న వారిలో ఎంపి ధర్మపురి అరవింద్, బాజిరెడ్డి గోవర్ధన్, టి.జీవన్‌రెడ్డిలు ఉన్నారు. ముగ్గురు హిందువులు కావడం, ప్రత్యేకంగా తెలుగు సంప్రదాయాన్ని నమ్మిన వారే ఉన్నారు. ఈ ముగ్గరిలో క్రోది నామం ఎవరికి ఏలా ఉంటుందనేది నేటి పంచాగంలో పరీక్షించుకోనున్నారు. అయితే ఇప్పటికే ఈ విషయంలో ధర్మపురి అరవింద్ ముగ్గురిలో చిన్నవారు కావడంతో పాటు ప్రవర్తన విషయంతో పాటు ఆవేశం కోపం కూడా కొంత ఇబ్బందికరంగానే ఉందనేది ప్రచారంలో ఉంది. దానికి తోడు ప్రత్యేకమైన ప్రవర్తన కలిగి ఉండటం, సీనియర్ నేతల పట్ల, జూనియర్ నేతలతో పాటు కార్యకర్తల పట్ల కొత్త వైఖరితో ఉంటారనే ప్రచారం పార్టీలోనే ఉందని చెబుతున్నారు. రాజకీయాలలో అతితక్కువ కాలం పని చేయడం, రాజకీయాల్లో వచ్చిన తక్కువ సమయంలోనే ఎంపి గెలిచి పవర్‌లోకి వచ్చారు. దూకుడుగా వ్యవహారించడం, ప్రశ్న పూర్తికాక ముందే తనదైన శైలిలో సమాధానం చెప్పడం విశేషం. రాజకీయాల కంటే రాజకీయంగా పేరున్న నేతలను టార్గెట్ చేయడంలో పై చేయిగా ఉన్నారు. పార్టీలోని నేతల పట్ల కూడా దురుసుగా వ్యవహారిస్తారనే టాక్ ఉంది. ఇకపోతే పార్లమెంట్ పరిధిలోని సాదారణ ప్రజలకు అందుబాటులో లేరని ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రోధి సంవత్సరంలో జరిగే ఎన్నికలు ఏ విధంగా కలిసి వస్తాయో చూద్దాం.

బాజిరెడ్డి గోవర్ధన్ బిఆర్ఎస్ నుంచి బరిలో ఉన్నారు. కోపం ఎక్కువే అని చెప్పుకున్న అయా సందర్భాలను బట్టి కోపం అదుపు చేసుకోని ఎవరికైనా, ఏంతటి ప్రశ్నకు అయిన తిరిగి సావదానంగా సమాధానం చెప్పడంలో దిట్ట. సర్పంచ్ స్థాయి నుంచి ఎమ్మెల్యే, ఎంపిగా పోటీ చేసే వరకు తిరుగులేని మాస్ లీడర్‌గా పేరుంది. వ్యవహార శైలిలోనూ భిన్నమైన పేరుంది. నామ మాత్రపు కోపం ఉన్నప్పటికి నేతలకు, కార్యకర్తలకు సమాధానం చెప్పి చివరకు సర్ది చెపుతారని టాక్ కూడా ఉంది. ఇక ప్రత్యర్థులను మాటలతోనూ చేతలతోనూ తిప్పికొట్టడంలో అందే వేసిన చేయి. మొదటి నుంచి బడానేతలను టార్గెట్ చేయడం, శనిగరం సంతోష్‌రెడ్డి, డి.శ్రీనివాస్, పోచారం శ్రీనివాస్‌రెడ్డిలాంటి వారితో డీ అంటే డీ అన్నారు. ప్రత్యేకంగా మాస్ బాషతో అకట్టుకోవడమే కాకుండా ఏక్కడి కార్యకర్త అయిన ఏ వ్యక్తి వచ్చిన సౌమ్యంగా మాట్లాడి పని చేసి పంపడంతో మాస్ లీడర్‌గా పేరుంది. ఈ మాస్ లీడర్‌కు క్రోధి నామ సంవత్సరం ఏలా ఉంటుందో చూద్దాం.

టీ.జీవన్‌రెడ్డి ప్రస్తుతం కరీంనగర్ పట్టభద్రుల నియోజక వర్గానికి ఎమ్మెల్సీగా కొనసాగుతున్నారు. రాజకీయ దురంధరునిగా పేరుంది. అది నుంచి కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పటికి కోపిష్టిగా, సౌమ్యుడిగా పేరుంది. ప్రస్తుతం పోటీ చేస్తున్న ముగ్గురిలో అత్యధిక వయస్సు ఉన్నవారు. రాజకీయాలలో అందే వేసిన చేయి అయినప్పటికి వయసు మీద పడటంతో కొంత ఇబ్బందికరంగా ఉంది. అసహనంతో వ్యవహార శైలీలో కూడా కొంత తేడా ఉండటంతో పార్టీ నేతలు సైతం సర్దుకుపోతున్నారనే ప్రచారం కూడా ఉంది. కానీ పార్టీలో సీనియర్ నాయకుడు కావడంతో పార్టీ టికెట్ ఇచ్చినట్లు చెపుతున్నారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా ఒటమి చావి చూసిన జీవన్‌రెడ్డి నిజామాబాద్ ఎంపిగా పరీక్షించుకునేందుకు సిద్ధం అయ్యారు. ఈ క్రోధి నామ సంవత్సరం జీవన్‌రెడ్డికి ఏలాంటి ఫలితం ఇస్తుందో చూద్దాం.

## "జై"హిరా"బాద్‌షా" క్రోధి ఏలా...

జహిరాబాద్ పార్లమెంట్‌కు కాంగ్రెస్ నుంచి సురేష్ షేట్కార్, బిజెపి నుంచి బిబి పాటిల్, బిఆర్ఎస్ నుంచి అనీల్ కుమార్ పోటీలో ఉన్నారు. వీరిలో సురేష్ షేట్కర్ , బిబి పాటిల్‌లు ఎంపిగా పని చేసిన వారే. వీరిద్దరు వ్యాపారస్తులుగా, రాజకీయ నాయకులుగా సుపరిచితులే. కానీ బిజెపి నుంచి పోటీ చేస్తున్న బిబి పాటిల్ వ్యవహార శైలి సాదారణంగా ఉన్నప్పటికి ప్రజలకు అందుబాటులో ఉండరానేది ప్రచారంలో ఉంది. వ్యాపార రంగంలో కీలకంగా ఉండటంతో ఎక్కువ కాలంలో ఇతర ప్రాంతాల్లో పర్యటిస్తారనే టాక్ ఉంది. మరోవైపు సౌమ్యుడిగా పేరున్నప్పటికి వ్యవహార శైలియే కొంత ఇబ్బందికరంగా ఉంటుందని చెబుతున్నారు. రెండుసార్లు బిఆర్ఎస్ నుంచి గెలిచిన బిబి పాటిల్ సడన్‌గా బిజెపిలో చేరడం, పార్టీ నేతలు, కార్యకర్తలకు మింగుడు పడటం లేదు. ఏదిఏమైనా క్రోధి నామ సంవత్సరం ఏ విధంగా ఉంటుందో లేక పార్లమెంట్ ఓటర్ల కోపానికి గురవుతారా లేక వారి మెప్పు పోందుతారా అనేది వేచి చూద్దాం.

కాంగ్రెస్ నుంచి పోటీ చేసి ఒక్కసారి గెలిచి, రెండోసారి ఒటమి పాలైన సురేష్ షేట్కార్ మరోసారి పోటీకి దూరంగా ఉన్నారు. అయన స్థానంలో ఏల్లారెడ్డిలో ఎమ్మెల్యేగా గెలిచిన మదన్‌మోహన్‌రావు పోటీ చేసారు. అతి తక్కువ ఓట్ల తేడాతో ఒటమి పాలయ్యారు. ఇప్పుడు మళ్లీ సురేష్ షేట్కార్ బరిలో ఉన్నారు. వ్యక్తిగతంగా మంచి పేరున్నప్పటికి స్థానికులకు దూరంగా ఉన్నారనే వాదన ఉంది. వ్యవహార శైలిలో కొంత మేరకు కోపిష్టి అయినప్పటికి వెంటనే సర్దుకొని సౌమ్యంగా సమాధానం చెపుతారని కార్యకర్తలు చెప్పుకుంటున్నారు. ఏది ఏమైన చాల కాలం తర్వాత మరోసారి బరిలో ఉన్న సురేష్ షేట్కార్‌కు స్థానిక ఓటర్లు క్రోధి నామ సంవత్సరంలో స్వాగతం పలుకుతారా.? లేక తిరిగి ఇంటికి పంపిస్తారో వేచి చూడాలి మరి. బిఅర్ఎస్ నుంచి గాలి అనిల్‌కుమార్ బరిలో ఉన్నారు. ఈయన మొదటిసారి ఎంపిగా పోటీ చేస్తున్నారు. బిఅర్ఎస్‌లో ఎంపిగా గెలిచిన బిబి పాటిల్‌లో బిజెపిలో చేరడంతో అనిల్‌కుమార్‌కు అవకాశం కలిసి వచ్చింది. అయితే గాలి అనిల్‌కుమార్ దూకుడు స్వభావం కలిగి ఉంటారనే ప్రచారం ఉంది. పార్టీలో తక్కువ స్థాయిలోనే ఉన్నప్పటికి కొంతవరకు మంచి పేరు ఉండటంతో పార్టీ అధిష్టానం టికెట్ ఇచ్చింది. జహిరాబాద్ పార్లమెంట్‌కు సంబంధం లేకుండా ఉన్నారు. పటాన్‌చెర్‌కు చెందిన అనిల్‌కమార్‌కు జహిరాబాద్ టికెట్ ఇవ్వడంపై అసంతృప్తిగా ఉన్నారు. దానికి తోడు వ్యవహార శైలి సైతం తేడగా ఉందని ప్రచారం ఉంది. దూకుడుగా వ్యవహారించడం కొంత మేరకు ఇబ్బందికరంగా ఉందని చెబుతున్నారు. క్రోధి సంవత్సరంలో ఎన్నికల తీరు ఏలా ఉండబోతుందో చూడాలి మరి.

## బిజిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు: కలెక్టర్

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 08:**



జిల్లా ప్రజలకు కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఉగాది పర్వదిన శు భాకాంక్షలు తెలియజేశారు. శ్రీ క్రోధి నామ సంవత్సరంలో జిల్లా ప్రజలందరికి శుభాలు చేకూరాలని ఆకాంక్షించారు. తెలుగు నామాది నూతన సంవత్సరం ప్రజలందరి జీవితాల్లో ఆనందోత్సాహాలు నింపాలని మనసారా కోరుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఉగాది పండగను ఇంటిల్లిపాది ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని అభిలషించారు.. ప్రస్తుత శ్రీ క్రోధి నామ సంవత్సరంలో జిల్లా మరింత ప్రగతి సాధించాలని, అన్ని వర్గాల ప్రజలు సుఖః సంతోషాలు, ఆనందోత్సాహాలతో జీవనాలు వెళ్లదీయాలని ఆకాంక్షించారు.

# నీటి సరఫరాను నిరంతరం పర్యవేక్షించాలి

(మొదటిపేజీ తరువాయి..)



వారీగా నీటి సరఫరా తీరును అనునిత్యం పరిశీలించాలని అన్నారు. ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే తక్షణమే స్పందించి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని ప్రత్యేక అధికారి శరత్ ఆదేశించారు. ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ తాగు నీటి ఎద్దడి నెలకొనకుండా అప్రమత్తతతో కూడిన ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎక్కడ కూడా అలసత్వానికి తావులేకుండా అంకితభావంతో పని చేయాలని సూచించారు. ముఖ్యంగా ఇంట్రా విలేజ్, పైప్ లైన్, వాటర్ పంపింగ్ వ్యవస్థలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలన్నారు. ఎక్కడికైనా పైప్ లైన్ లీకేజీలు ఏర్పడిన వెంటనే వాటిని సరి చేయాలని, చేతి పంపులు, బోరు బావుల మరమ్మతులను వెంటదివెంట జరిపించాలన్నారు. అవసరమైన చోట వ్యవసాయ బోర్లను అద్దెకు తీసుకోవాలని, అందుబాటులో ఉన్న అన్ని వనరులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నీటి ఎద్దడి నివారణ చర్యలలో చివరి ప్రయత్నంగా మాత్రమే అద్దె ట్యాంకర్లను వినియోగించాలని సూచించారు. పరస్పర సమన్వయంతో పనిచేస్తూ నీటి ఎద్దడి నెలకొనకుండా సమర్థవంతంగా పని చేయాలని అధికారులకు హితవు పలికారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మండల స్పెషల్ ఆఫీసర్లుగా నియమితులైన జిల్లా అధికారులు ఇప్పటికే క్షేత్రస్థాయిలో పర్యటించి తాగునీటి సరఫరా తీరును పరిశీలించడం జరిగిందని, అన్ని మండలాల్లో ఎంపిడిఓలు, ఎంపిఓలతో కూడిన క్లస్టర్ బృందాలను సైతం ఏర్పాటు చేశామని ప్రత్యేక అధికారి దృష్టికి తెచ్చారు. 239 మంది పంప్ మెకానికులు, 77 మంది సహాయ మెకానికులు మరమ్మతులకు అందుబాటులో ఉన్నారని, వారి వివరాలను అన్ని మండలాల అధికారులకు అందించడం జరిగిందన్నారు. నీటి సరఫరా మెరుగుపర్చేందుకు ఉద్దేశించిన పెండింగ్ లో ఉండిన 178 పనులలో వారం వ్యవధిలోనే 36 పనులను పూర్తి చేయడం జరిగిందని, మరో పది రోజులలో మిగితా అన్ని పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేసేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. వివిధ కారణాల వల్ల నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడిన నివాస ప్రాంతాలకు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటిని అందిస్తున్నామని అన్నారు. స్థానికంగా వనరులు అందుబాటులో లేని నాలుగు నివాస ప్రాంతాలకు నీటి సరఫరాకై వ్యవసాయ బోరుబావులను అద్దెకు తీసుకోవడం జరిగిందని వివరించారు. జిల్లా వ్యాప్తంగా నీటి సరఫరా సజావుగానే జరుగుతోందని, ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తితే, తక్షణమే స్పందించి చర్యలు చేపట్టేవిధంగా అధికారులను, క్షేత్ర స్థాయిలో సిబ్బందిని సన్నద్ధం చేశామని అన్నారు. సెల్ కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కిరణ్మయి, నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్, వివిధ మున్సిపాలిటీల కమిషనర్లు, మండల స్పెషల్ ఆఫీసర్లు, మిషన్ భగీరథ, ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులు, ఎంపిడిఓలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్



**ఏర్గట్ల ప్రజాజ్యోతి ఏప్రిల్ 08 :**
మండల కేంద్రం లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వరి ధాన్యాన్ని తేమశాతం 17% మించకుండా ప్రభుత్వ నిబంధనలకు లోబడి తీసుకురావాలని రైతులకు సూచించారు. రానున్న రెండు రోజులు వర్ష సూచన ఉన్నందున రైతులు వారి ధాన్యం కుప్పలను తడవకుండా టార్ఫలిన్ కవర్లను కప్పి తడవకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి శ్రీనివాస్, సొసైటీ సిబ్బంది సతీష్,సాయి పవన్,సాయి బాబా తదితరులు ఉన్నారు.

## తడపాకల్ పాఠశాలలో ఘనంగా బాల కవి సమ్మేళనం



**ఏర్గట్ల ప్రజాజ్యోతి ఏప్రిల్ 08 :**
క్రోధి నామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకొని, ఇందూరు జిల్లా బాల సాహిత్య వేదిక ఆధ్వర్యంలో మండలంలోని తడపాకల్ ఉన్నత పాఠశాలలో బాల కవి సమ్మేళనాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. సుమారు 25 మంది విద్యార్థులు ఈ సమ్మేళనంలో పాల్గొని, ఉగాది గొప్పతనాన్ని తెలిపే కవితలను చక్కగా వినిపించారు. తెలుగువారి గొప్ప పండుగలలో ఉగాది గొప్ప ప్రత్యేకతను సంతరించుకుందని, షడ్రుచులతో కూడిన పచ్చడిని సేవించడం వల్ల కలిగే లాభాలను తమ తమ కవితలలో విద్యార్థులు చక్కగా వినిపించారు. ఈ సందర్భంగా తెలుగు పండితులు ప్రవీణ్ శర్మ మాట్లాడుతూ.... ఇలాంటి బాల కవి సమ్మేళనాలు ఏర్పాటు చేయడం ద్వారా పిల్లలు పండగ గొప్పతనం మరియు సాహిత్య అభిలాష కలుగుతుందని, వారు మంచి విలువలతో కూడిన జీవితాన్ని గడపడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. చక్కగా కవితలు చదివిన విద్యార్థులకు చక్కని కథల పుస్తకాలను అందజేశారు. తర్వాత ఉగాది పచ్చడి వితరణ కూడా చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుధాకర్, రాములు, గంగాధర్, నాగప్ప, రవి, కృష్ణ ప్రసాద్, నరేందర్, సుజాత, స్వప్న విద్యార్థి, విద్యార్థినులు పాల్గొన్నారు.

## శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది సందర్భంగా శుభాకాంక్షలు పోలీస్ కమీషనర్ వెల్లడి

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 08:**
శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాదిసందర్భంగా ప్రజలందరు ఎలాంటి అభద్రతా భావంతో లేకుండా సుఖశాంతులతో ఉండాలని నిజామాబాద్ కమీషనరేటు పరిధిలోని ప్రజలందరికి పోలీస్ శాఖ తరపున శుభాకాంక్షలు తెలియజేయుచున్నాను.

NIZAMABAD POLICE
COMMISSIONERATE

## నిధులు దుర్వినియోగం కాకుండా పారదర్శకంగా పనులు చేయాలి

**సిరికొండ, ఎప్రిల్ 08 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్**
మండలకేంద్రంలోని విద్యావనరుల కేంద్రం నందు సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశానుసారంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ( ఏ ఏ ఎం సి) ల కన్వీనర్ మరియు చైర్మన్ ల కు ఒకరోజు (కార్యశాల)శిక్షణను స్థానిక సిరికొండ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సతీష్ కుమార్ నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. (కార్యశాల)శిక్షణ యందు ఈ పథకం కింద పాఠశాల లో చేపట్టాల్సిన పనులు అనగా సక్రమంగా త్రాగునీటి సరఫరా,తరగతి గదుల్లో విద్యుత్ సరఫరా,మూత్రశాలల మరమ్మతులు, అవసరమైన సందర్భంలో బాలికలకు నూతన మూత్రశాలల నిర్మాణం,పాఠశాలలో చిన్న చితక మరమ్మతులు చేయించడం, ఇలా పలు అంశాలపై అవగాహన



కల్పించారు. అంతేకాకుండా అమ్మ ఆదర్శ పాఠశాల పథకం కింద మంజూరు చేయబడిన నిధులను ఏ విధమైన పనులకు వినియోగించాలో, వివిధ అంశాల వారిగా నిధుల వినియోగము చేయాలని వివరించారు.నిధులు దుర్వినియోగం కాకుండా పారదర్శకంగా పనులు నిర్వహించి, తనిఖీ అధికారులు వచ్చినప్పుడు పూర్తి వివరాలు తగిన ఆధారాలతో సమర్పించాలని సూచించారు.ఈ పనులు సకాలంలో పూర్తి చేయుటకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లతో సమన్వయం చేసుకుంటూ, పనులు పాఠశాల పునఃప్రారంభం కన్న ముందే నిర్దేశించిన గడువులోపు పూర్తి చేయాలని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఎంపిడివో లక్ష్మీప్రసాద్,పంచాయతీ రాజ్ ఏఈ అమ్మద్ హుస్సేన్,గడ్కోల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్,రాచర్ల గంగాధర్,ఉపాధ్యాయులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నామినేషన్ల దాఖలుకు నిర్దేశిత నిబంధనలు పాటించాలి

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 08:**
ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు కోరారు. పార్లమెంటు ఎన్నికలను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సోమవారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గ స్థానం నుండి ఎన్నికల్లో పోటీ చేయదలచిన అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసే సమయంలో పాటించాల్సిన నియమ నిబంధనలు, అవలంభించాల్సిన విధానాల గురించి కలెక్టర్ క్షుణ్ణంగా వివరిస్తూ అవగాహన కల్పించారు. నామినేషన్ ఫారం -2ఏ ను రిటర్నింగ్ అధికారి కార్యాలయం నుండి ఉచితంగా పొందవచ్చని సూచించారు. ఈ నెల 18 నుండి నామినేషన్లను స్వీకరించడం జరుగుతుందని, సమీకృత జిల్లా కార్యాలయంలోని తన (కలెక్టర్) ఛాంబర్లో ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 3.00 గంటల సమయంలో నామినేషన్లను అందించాల్సి ఉంటుందని తెలిపారు. సెలవు రోజు ఆదివారం మినహాయించి, మిగితా అన్ని పని దినాలను కలుపుకుని, తుది గడువు అయిన ఈ నెల 25 వ తేదీ మధ్యాహ్నం 3.00 గంటల వరకు నామినేషన్లు స్వీకరించబడతాయని అన్నారు. నిర్ణీత గడువు, నిర్ణీత సమయంలోపు రిటర్నింగ్ అధికారి ఛాంబర్ వద్దకు చేరుకున్న వారి నామినేషన్ ఫారాలు మాత్రమే స్వీకరించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఒక అభ్యర్థి నాలుగు సెట్ల నామినేషన్లు దాఖలు చేయవచ్చని, అభ్యర్థి వెంట మరో నలుగురిని మాత్రమే లోనికి అనుమతిస్తారని తెలిపారు. నామినేషన్ దాఖలు చేసే జనరల్ అభ్యర్థులు రూ. 25 వేలు, ఎస్సీ,ఎస్టీ కేటగిరీలకు చెందిన వారైతే రూ. 12500 లను సెక్యూరిటీ డిపాజిట్ రూపంలో జమ చేయాల్సి ఉంటుందన్నారు. ఈ మొత్తాన్ని నగదు రూపేణా, లేదా చలానా రూపంలో చెల్లించవచ్చని, చెక్కులు అంగీకరించబడవని సూచించారు. జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల తరపున పోటీ చేసే అభ్యర్థులకు వారు పోటీ చేసే



నియోజకవర్గంలోని ఎవరైనా ఒక ఓటరు నామినేషన్ ను ప్రతిపాదిస్తే సరిపోతుందని స్పష్టం చేశారు. అదే రిజిస్టర్డ్ రాజకీయ పార్టీల తరపున పోటీ చేసే వారికి, స్వతంత్ర అభ్యర్థులకు 10 మంది ఓటర్లు నామినేషన్ ను ప్రతిపాదించాల్సి ఉంటుందని సూచించారు. నామినేషన్ సమర్పించేందుకు వచ్చే వారు పార్టీ కండువాలు, టోపీలు ధరిస్తే ఆర్.ఓ కార్యాలయం లోనికి అనుమతించబడరని స్పష్టం చేశారు.

అభ్యర్థులు ఇటీవలి కాలంలో మూడు నెలల లోపు దిగిన ఒకటి పాస్పోర్ట్ సైజు ఫోటో అఫిడవిట్ పై అతికించాలని, నామినేషన్ పత్రంపై స్టాంప్ సైజు ఫోటో అతికించాలని అన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు వేరే పార్లమెంటు సెగ్మెంట్ కు చెందినవారైన పక్షంలో తప్పనిసరిగా వారి అసెంబ్లీ సెగ్మెంట్ ఈ.ఆర్.ఓ నుండి ఓటరు ధ్రువీకరణ పత్రం సమర్పించాలని తెలిపారు. రిజిస్టర్డ్, గుర్తింపు పొందని పార్టీల అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ ఫారంలోని పార్ట్-3 లో 'సి' కాలం ఎదురుగా ఎన్నికల సంఘం నిర్దేశించిన గుర్తులలో ఏవైనా మూడు గుర్తులను ప్రాధాన్యతా క్రమంలో ఎంపిక చేస్తూ వివరాలు పొందుపర్చాలన్నారు. ముఖ్యంగా ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తప్పనిసరిగా కొత్త బ్యాంకు అకౌంట్ తెరవాలని, దీని ద్వారానే ఎన్నికల వ్యయానికి సంబంధించిన లావాదేవీలు నిర్వహిస్తూ పక్కాగా రికార్డులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. అభ్యర్థులు గరిష్టంగా రూ. 95 లక్షల వరకు ఎన్నికలలో ఖర్చు చేయవచ్చని, సంబంధిత బ్యాంకు అకౌంట్ లావాదేవీల ఆధారంగానే అభ్యర్థుల వ్యయాన్ని లెక్కించడం జరుగుతుందన్నారు. బ్యాంకు అకౌంట్ తెరిచే విషయంలో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే తమ దృష్టికి తేవాలని సూచించారు. అభ్యర్థులు తమపై ఏవైనా క్రిమినల్ కేసులు ఉంటే నామినేషన్ పత్రంలోని పార్ట్-III ఏ లో వాటి వివరాలను తప్పనిసరిగా పొందుపర్చాలని అన్నారు. నామినేషన్ దాఖలు చేసేందుకు అభ్యర్థి, లేదా ప్రతిపాదించిన వారే స్వయంగా హాజరై నామినేషన్ దాఖలు చేయాల్సి ఉంటుందని, అభ్యర్థులు ఆర్.ఓ సమక్షంలో ఎన్నికల సంఘం నిర్దేశించిన ప్రతిజ్ఞ చేయాల్సి ఉంటుందని తెలిపారు. గడిచిన పది సంవత్సరాల కాలంలో ఎవరైనా అభ్యర్థులు ప్రభుత్వ క్వార్టర్లలో ఉన్నట్లయితే, నీటి బిల్లులు, కరెంటు బిల్లులు వంటివి బకాయిలు లేవని నో డ్యూ సర్టిఫికెట్ జతపర్చాలని సూచించారు. నామినేషన్ సమర్పించే ముందు అన్ని అంశాలను క్షుణ్ణంగా చూసుకోవాలని హితవు పలికారు. అభ్యర్థులకు సహాయపడేందుకు ఆర్.ఓ కార్యాలయం వద్ద హెల్ప్ డెస్క్ సైతం ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తెలిపారు. దాఖలైన నామినేషన్లను ఈ నెల 26న పరిశీలించడం (స్క్రుటినీ) జరుగుతుందని, నామినేషన్ల ఉపసంహరణకు 29వ తేదీ చివరి గడువు అని స్పష్టం చేశారు.



కాగా, ఎన్నికల ప్రచార సభలు, సమావేశాలు, ర్యాలీలకు ముందస్తుగానే దరఖాస్తులు చేసుకుని అనుమతి పొందాలని సూచించారు. కరపత్రాలు, పోస్టర్లు, ఫ్లెక్సీలు వంటివి ముద్రించే విషయంలో ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 127 – ఏ సూచనలు పాటించాలన్నారు. ఎన్నికల ప్రచార ప్రకటనలు, ప్రచార అంశాలు, ఎల్.ఈ.డీ డిస్ ప్లే కంటెంట్ తదితర వాటికి ఎంసిఎంసి ద్వారా అనుమతులు తీసుకోవాలని సూచించారు. అలాగే, అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో నిర్వహించే సభలు, సమావేశాలు, ర్యాలీలు, మైకులు, వాహనాల కోసం సంబంధిత సహాయ రిటర్నింగ్ అధికారుల (ఏ.ఆర్.ఓ) నుండి అనుమతి తీసుకోవాలని, పార్లమెంటు నియోజకవర్గం పరిధి మొత్తంలో నిర్వహించే ప్రచార కార్యక్రమాలు, ఎల్.ఈ.డీ వాహనాలు, ఛాపర్, హెలిప్యాడ్, హెలికాప్టర్ వంటి వాటి అనుమతులను ఆర్.ఓ కార్యాలయం నుండి పొందాలని సూచించారు. కనీసం 48 గంటల ముందు సువిధ పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని హితవు పలికారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కిరణ్మయి, నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్, సహాయ రిటర్నింగ్ అధికారులు, సంబంధిత అధికారులు, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ ఉద్యోగులకు గత ప్రభుత్వ హామీ మేరకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను అమలు జరపాలి.



**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 08:**
తెలంగాణ అంగన్వాడీ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఇటీవల తెలంగాణ ప్రభుత్వం మూడో తేదీన జారీ చేసిన మెమోను పెంచుకోవాలని అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అంగన్వాడి జరిగిన సమ్మెను విరమింప చేయటానికి అప్పటి ప్రభుత్వం విధానాలకు వ్యతిరేకంగా 24 రోజులపాటు జరిగిన సమ్మె సందర్భంగా అక్టోబర్ 4న అప్పటి మంత్రులు హరీష్ రావు సత్యవతి రాథోడ్ గార్లు చర్చలు జరిపి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను టీచర్లకు రెండు లక్షలు హెల్పర్లకు లక్ష రూపాయలు 60 సంవత్సరాలు దాటిన వారికి విఆర్ఎస్ సదుపాయాన్ని కల్పిస్తూ జీవో ఇవ్వటానికి అంగీకరించారని అమలు దర్పకపోగా నేటి ప్రభుత్వం కు అనేకమార్లు వాటి కొరకు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ కొత్త ఉత్తర్వులను జారీ చేసి టీచర్లకు లక్ష రూపాయలు ఆయాలకు 50వేల రూపాయలు 65 సంవత్సరాల నిండిన వారి వివరాలను అత్యవసరంగా ఆదేశించటం వలన అంగన్వాడీ టీచర్లకు హెల్పర్లకు నష్టం జరుగుతుందని వాటిని ఉపసంహరించుకొని గత ప్రభుత్వ హామీని అమలు జరపాలని కోరుతూ ఈరోజు జిల్లా కలెక్టర్ గారికి, ఐసిడిఎస్ పిడి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు శంకర్ గౌడ్, యూనియన్ జిల్లా కార్యదర్శి పి స్వర్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రకళ జిల్లా నాయకులు వాణి, శివ రాజమ్మ, విజయ, గోదావరి , సిఐటియు నాయకులు వై గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## నిఘానేత్రంలో నల్లూరు...!!!!



**ముప్కాల్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 08:**
మండలంలోని నల్లూర్ గ్రామంలో గ్రామస్తులంత ఒక్కటై 26 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకున్నట్లు ముప్కాల్ ఎస్ఐ భాస్కరా చారి సోమవారం రోజు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గత కొంతకాలంగా గ్రామస్తులకు సీసీ కెమెరాల నిఘా విభాగం గురించి పలు కార్యక్రమాలు చేపట్టడం ద్వారా గ్రామస్తుల్లో కదలిక వచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ తరుణంలో గ్రామస్తులు ఏకమై గ్రామంలో 26 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా నిఘానేత్రంలో నల్లూరు గ్రామం ఉందన్నారు. జిల్లా పోలీస్ శాఖ తరుపున నల్లూర్ గ్రామస్తులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఆర్మూర్ రూరల్ సీఐ శ్రీధర్ రెడ్డి, ఎస్ఐ భాస్కరా చారి లు స్థానిక గ్రామ పెద్దలతో కలిసి సీసీ కెమెరాలను ప్రారంభించారు. అనంతరం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఎటువంటి సమస్య వచ్చినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. యువత గంజాయికి అలవాటు కాకుండా ఉన్నత విద్యను అభ్యసించాలని యువకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ శ్రీధర్ రెడ్డి, ఎస్ఐ భాస్కరా చారి, ఏఎస్ఐ గంగారం, పోలీసు సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# నీతికి అవినీతికి జరుగుతున్న ఎన్నిక కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డి

**బోధన్. మార్చ్ 8( ప్రజా జ్యోతి )**
నీతికి అవినీతికి జరుగుతున్న యుద్ధంలో అంతిమంగా నీతి గెలుస్తుందని నిజాంబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి అన్నారు బోధన్ నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో నీతికి అవినీతికి జరుగుతున్న ఎన్నికల్లో ప్రజలు ఎటువైపు ఉంటారు నిర్ణయించుకోవాలన్నారు దేశం కోసం స్వాతంత్ర పోరాటంలో పాల్గొని దేశానికి స్వతంత్రం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు కానీ అటువంటి పార్టీ నీ దేశద్రోహులుగా చిత్రీకరిస్తూ ప్రజల మధ్య కుల మత విద్వేషాలు రెచ్చగొడుతూ కాంగ్రెస్ పార్టీ అంటే దేశద్రోహ పార్టీగా చిత్రీకరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులతో పార్టీలు చేరకుంటే దర్యాప్తు సంస్థలను ఉసుగులిపి భయభ్రాంతులను చేస్తూ తమ పార్టీలో చేరితే మాత్రం అవినీతిపరులు కారా అని బిజెపిని జీవన్ రెడ్డి ప్రశ్నించారు. ఐదు సంవత్సరాల క్రితం నిజాంబాద్ ఎంపీగా గెలిచిన ధర్మపురి అరవింద్ తప్పుడు మాటలు తప్పుడు వాగ్దానాలతోనే ఐదు



సంవత్సరాలు గడిపేసారని అన్నారు ఎన్నికలు వచ్చాయి కదా అని నిజం షుగర్స్ ఫ్యాక్టరీని తెరిపిస్తామని హామీలు ఇస్తున్నారని గతంలో మీరు ఇచ్చిన హామీ పసుపుడు ఏమైందని ప్రశ్నించారు. నిజం సుగర్స్ ను తెరిపించడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు అనంతరం బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ అవినీతిపరుడైన కేసీఆర్ ను రాష్ట్రం నుండి సాగనంపమని ఇప్పుడు దేశంలో మోదీ ని కూడా సాగనంపి రాహుల్ గాంధీని ప్రధాని చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి బాల్కొండ మాజీ ఎమ్మెల్యే ఇరవంత్రి అనిల్ మాజీ ఎమ్మెల్సీ ఎన్నికల సర్వారెడ్డి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మాదల మోహన్ రెడ్డి బోధన్ మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మ జడ్పీ వైస్ చైర్మన్ రజిత యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేత.

**కోటగిరి, ఏప్రిల్ 7 , ప్రజా జ్యోతి.**
కోటగిరి మండల కేంద్రంలోని రచ్చ గల్లిలో సోమవారం బాగిర్తి సావిత్రి భర్త మృతి చెందడంతో ఆమె కుటుంబానికి తెల్ల రవికుమార్ యువసేన ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు ఆమె ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడి అంత్యక్రియల కోసం నగదును ఆర్థిక సహాయం రూపంలో అందజేశారు ముదిరాజ్ కుల పెద్దలు బీమా



సాయి రెడ్డి, కప్ప సంతోష్, చేతుల మీదుగా ఆర్థిక సహాయాన్ని అందించారు ఈ కార్యక్రమంలో తెల్ల రవికుమార్ యువసేన నిర్వాహకులు తెల రవికుమార్ సభ్యులు పెద్ద కాపు శ్రీకాంత్, పప్పుల యోగేష్, హరి, ప్రీత్, ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా మానాల మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు.....

**రుద్రూర్, ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి) :**
డిసిసి అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆయన నివాసంలో సోమవారం రుద్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోట అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పుష్ప గుచ్చం అందజేస్తూ శు



భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్వతి ప్రవీణ్, నితిన్ పటేల్, గాండ్ల సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## బోధనలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి



**బోధన్. మార్చ్ 8( ప్రజా జ్యోతి )**
బోధన్ పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రోజు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని మైనార్టీ సోదరులతో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఇఫ్తార్ విందు చేశారు ఇఫ్తార్ సందర్భంగా మైనార్టీ సోదరులతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి జీవన్ రెడ్డి ఉర్దూ చైర్మన్ తహర్ బిన్ హందాన్ జిల్లా అధ్యక్షుడు మా నాన్న మోహన్ రెడ్డి బోధన్ పట్టణ అధ్యక్షుడు పాషా మోహిని దిన్ బోధన్ మాజీ ఎంపీపీ గంగ శంకర్ మున్సిపల్ కౌన్సిలర్లు మీ నజీర్ అలీ శరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## వడగలవానాతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**కోటగిరి, ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి.**
పోతంగల్ మండలంలో సోమవారం రాత్రి కురిసిన వడగళ్ల వర్షానికి ఆయా గ్రామాల్లో చేతికి వచ్చిన పంట పూర్తిగా నష్టపోయిందని రైతులు దుఃఖ సాగరంలో మునిగిపోయారు. ఒక పక్క కోతకొచ్చిన పంట అకస్మాత్తుగా వచ్చిన వడగళ్ల వర్షంతో మొత్తం గింజలు రాలిపోయాయని,



మరొక ఎండబెట్టిన ధాన్యం తడిసి ముద్దయిందని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. మండల వ్యవసాయ అధికారులు, నాయకులు తమకు న్యాయం చేయాలని క్షేత్రస్థాయిలో సందర్శించి నష్ట పరిహారాన్ని చెల్లించాలని వేడుకుంటున్నారు.

## వర్సిటీలో కొనసాగుతున్న గ్రూప్1 కోచింగ్ తరగతులు



**తెలంగాణ యూనివర్సిటీ ప్రజా జ్యోతి ఏప్రిల్ 08:**
తెలంగాణ విశ్వవిద్యాలయంలో కాంపిటేటివ్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోటీ పరీక్షల అవగాహన తరగతులు కొనసాగుతున్నాయి. ఈరోజు రిసోర్స్ పర్సన్ గా డాక్టర్ రాధాకృష్ణ చౌహాన్,సంగారెడ్డి జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్ గారు " ప్రజాస్వామ్యం –భారత రాజ్యాంగం" అనే అంశం పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. భారత రాజ్యాంగానికి ఒక ప్రత్యేకత ఉందని ప్రపంచ దేశాల సుపరిపాలన విధానాలను, రాజ్యాంగం ద్వారా దేశంలో ఆచరిస్తున్నారని పేర్కొన్నారు. హక్కులతో పాటు, విధులను భారత రాజ్యాంగంలో చర్చించినారని పేర్కొన్నారు. కులాలకు మతాలకు అతీతంగా భారత రాజ్యాంగం తన విశిష్టతను కాపాడుకొంటుందని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న ఈ గ్రూప్ 1 కోచింగ్ క్లాస్సెస్ ను విద్యార్థిని విద్యార్థులు ఉపయోగించుకోవాలని పేద మధ్యతరగతి విద్యార్థులకు లాభం జరుగుతుందని, తన వంతుగా పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలను లైబ్రరీకి అందించారు. ఈరోజు విద్యార్థులకు తన అనుభవాన్ని జోడించి, ప్రేరణ కలిగించిన డాక్టర్ రాధాకృష్ణ చౌహాన్ ను తెలంగాణ వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎం యాదగిరి, కాంపిటేటివ్ సెల్ డైరెక్టర్ డాక్టర్ కె వి రమణ చారి కామర్స్ డిన్ ప్రొఫెసర్ రాంబాబు, జీ.శ్రీనివాస్ అసిస్టెంట్ ప్రొఫెసర్ (కాంట్రాక్ట్) తదితరులు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.

